డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లను వేగవంతం చేయండి

జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పర్యటన కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సంబంధిత అధికారులను ఆదేశం చారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ హై స్కూలు (మెయిన్) నందు మెగా పేరెంట్ – టీచర్ మీట్ కార్యక్రమంలో పాల్గొననున్న రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కార్యక్రమం ఏర్పాట్ల ను జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి –5లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 7, డిసెంబరు 2024 8 పేజీలు

రారండోయ్.. వేడుక చూద్దాం...

మన బడికి పండుగ వాతావరణం– తల్లిదండ్రులు దాతలకు అపూర్వ స్వాగతం
పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నేడే

విశాలాంధ్ర–పులివెందుల: రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, జెడ్పి, ఎయిడెడ్ పాఠశాలల్లో శనివారం వేడుక జరగనుంది. పండుగ వాతావరణం కూడా నెలకొననుంది. కార్యక్రమానికి తల్లిదండ్రులు, పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలు, పూర్వపు విద్యార్థులు, ప్రతినిధులకు ఘన స్వాగతం లభించనుంది. తల్లిదండ్రులు టీచర్స్ మీటింగ్ సందర్భంగా అన్ని పాఠశాలలు ముస్తాబయ్యాయి. విద్యా వ్యవస్థను మరింత పటిష్టపరిచేందుకు ఎన్డీఏ ప్రభుత్వం తొలిసారిగా ఈ వేడుకకు శ్రీకారం చుట్టింది.. ఈ కార్యక్రమాలకు సంబంధించి మార్గదర్శకాలను కూడా జారీ చేసినట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఇప్పటికే నిర్మాణాత్మక మదింపు, సంగ్రహణాత్మక మదింపు, సమగ్ర మూల్యాంకణ వంటి ప్రక్రియలను పూర్తిచేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ వేడుక ద్వారా విద్యార్థుల పురోగతిని చర్చించడం, విద్యా పరమైన లేదా ప్రవర్తనపై పరిష్కారాలు కనుగొనడం వంటి అంశాలకు సమావేశంలో ప్రాధాన్యతనిస్తారు. అలాగే వ్యక్తి గత విషయాలలో విద్యార్థుల నిర్దిష్ట బలాలు, బలహీనతలపై దృష్టి సారించడం వంటి అంశాలు ప్రస్తావిస్తారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులు కూడా సమాన స్థాయికి తీసుకురావడం కోసం ప్రణాళికలను తయారు చేయడం జరుగుతుంది. అలాగే విద్యార్థుల నైపుణ్యాలు, అంతర్గత సామర్థ్యాలను వెలుగులోకి తీసుకురావడం కార్యక్రమంలో ఒక ప్రధాన ఉద్దేశం. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయుల కీలక పాత్ర పోషించనున్నారు. సమావేశం తరువాత భోజనం అనంతరం ఆటల పోటీలను నిర్వహిస్తారు. మహిళలకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, పురుషులకు తాడాట (టగ్ ఆఫ్ వార్) వంటి సంప్రదాయ క్రీడలు నిర్వహిస్తారు. చాలా కాలం నుంచి సర్కారు బడిలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వాలు తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నాయి. ఇందుకు బడిబాట వంటి కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నాయి. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేం దుకు అందరూ చదవాలి అందరూ ఎదగాలి బడి బయట పిల్లలు బడిలోనే –5లో

అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాధికారం కోసం

పోరాటం చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర–కడప రూరల్ : సిపిఐ జిల్లా కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భీంరావ్ రాంజీ అంబేద్కర్ (డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్ర ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 జన్మించి 1956 డిసెంబరు 6 తేదీన చనిపోవడం జరిగింది. ఈ దేశంలో అణగారిన వర్గాల కోసం ఆయన జరిపిన కృషి అనంతమైనది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని నేడు ప్రపంచం అంతా స్మరించుకోవడానికి కారణం ఆయన ప్రపంచ మానవునిగా మేధావిగా –5లో

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

– మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర–రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. దీంతో ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత –5లో

టైంపాస్ కేంద్రంగా ప్రభుత్వ కార్యాలయాలు..!

– ఉద్యోగులతో గంటల కొద్దీ బాతాఖానీ– కార్యాలయాల వద్ద సామాన్యుల నిరీక్షణ
– పనుల కోసం వచ్చి వెనుదిరుగుతున్న వైనం

విశాలాంధ్ర–యర్రగుంట్ల : సహజంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సమయం చాలా విలువైంది– ఇతరులు వేచి ఉన్నారనే సందేశంతో కూడిన బోర్డులు దర్శనం ఇస్తాయి. వివిధ పనులపై సదరు కార్యాలయానికి వచ్చే వారు తొలుత ఈ సందేశాన్ని చదివేలా వాటిని ఏర్పాటు చేస్తారు.ఫలితంగా పనులపై వచ్చిన వారు అక్కడి ఉద్యోగులు, అధికారులతో ఉబుసుకోని కాలక్షేపపు కబుర్లకు ఆస్కారం లేకుండా నడిచింది. అయితే ఇటీవలి కాలంలో దురదృష్టవశాత్తు స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో చాలా మంది కాలక్షేపం కోసమే వస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాంటి వారు గంటల కొద్దీ సదరు అధికారులు, ఉద్యోగుల ఎదుట కుర్చీల్లో కూర్చొని వారి విధులకు ఆటంకం కలిగిస్తూ కనిపిస్తారు. సదరు యంత్రాగం సైతం అలాం టి వారిని త్వరితగతిన బయటకు పంపించే ప్రయత్నం చేయకుండా వారితోనే ముచ్చటి స్తూ ఉండడం జరుగుతోంది. చాలా మంది వ్యక్తిగత పనులపై అధికారులతో మాట్లాడేందుకు వచ్చి చాలాసేపు నిరీక్షించి వెనుదిరగడం జరుగుతోందని పలువురు గుర్తుచేస్తున్నారు. శుక్రవారం పట్టణంలోని ఓ కార్యాలయంలో ఈ సన్నివేశం చోటు చేసుకుంది.

ఒకరిద్దరు సుమారు గంట సేపు సదరు అధికారి వద్ద కూర్చొని బాతాఖానీ కొడుతూ పనులపై వచ్చిన ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించడం –5లో

రైతు బజారును తెరిపించండి: బిజెపి

విశాలాంధ్ర-వేంపల్లి: ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లి పట్టణం లో ఉన్న రైతు బజారు ను తెరిపించాలని వేం పల్లికి విచ్చేసిన కడప జిల్లా పంచాయితీ అధికారి గండికోట రాజ్యలక్ష్మి ని కోరినట్లు భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ తెలిపారు. ఆమెతో కలిసి స్థానిక ప్రియాతోటలో డ్రైనేజి సమస్యను పరిశీలించారు అనంతరం అయన మాట్లాడుతూ పంచాయితీ ఆధ్వర్యంలో ప్రయి వేటు స్థలంలో ఉన్న మార్కెట్ ను తీసివేసి రైతు బజారుకు తరలిం చాలని జిల్లా సం యుక్త అధికారి అధితి సింగ్ ఇచ్చిన ఆదేశాలను అమలు పరచాలని కోరినట్లు చెప్పారు. అందుకు రాజ్యలక్ష్మి సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకుని వెళ్లి రైతు బజారు తెరిపిం చేందుకు కృషి చేస్తామని చెప్పినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయితీ ఈఓ సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర–తొండూరు: రెవెన్యూ సదస్సు లను ప్రజలు సద్వినియో గం చేసుకోవాలని తహసీల్దార్ రామచంద్రుడు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మా పురంలో రెవెన్యూ సదస్సును ప్రారంభించారు. ఆయన రికార్డులను పరిశీలించారు. ఈ సంధర్భం గా ఆయన రైతులతో మాట్లాడుతూ పంచాయతీల్లో రెవెన్యూ సదస్సు ను జరుపడం వల్ల ప్రజలు,రైతులు వారికి సంబంధించిన భూ సమస్యలులను పరిష్కరించుకోనేందుకు మంచి అవకాశం మన్నారు. ప్రజల వద్ద నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా సిబ్బంది ప్రయత్నించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి, రీసర్వే డిటీ ఇ రాజేశ్వరి, మండల సర్వేలు రాఘవేంద్ర, వీఆర్వో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-చెన్నూరు : రైతులకు భూ సమస్యలు ఉండకూడ దని అందుకోసమే రెవెన్యూ సదస్సులో ఏర్పాటు చేయడం జరిగిందని, అదే ప్రభుత్వ లక్ష్యమని తహసిల్దార్ సరస్వతి పేర్కొన్నా రు. శుక్రవారం మండలంలోని కనపర్తి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భం గా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుం దని, రైతుల ఇళ్ల వద్దకే వచ్చి భూ సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని, ఇంకా మీకు ఏమైనా సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో వినతి పత్రాలు ఇవ్వవచ్చునని అన్నారు. రైతులు విజయ ప్రతాప్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ భూ సమస్యల పైన వినతి పత్రాలు వెల్లువెత్తు తున్నడంతో అందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. ఈ సదస్సులో మండల స్పెషల్ ఆఫీసర్ పరిమ ళ జ్యోతి, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ అర్చన, సర్వేయర్ సోమశేఖ ర్, విలేజ్ సర్వేయర్లు ఆరిఫ్, శివానందరెడ్డి, రామచంద్రారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, జయచంద్ర, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన అతికారి

విశాలాంధ్ర–సిద్దవటం : మండలంలోని వంతాటి పల్లె ఎస్సీ కాలనీ లో ఒంటి మిట్ట మండలం వీఆ ర్వో అంజి, కుటుం బంలో జరిగిన వివాహ వేడుకల్లో శుక్రవారం రాజంపేట నియోజక వర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి వెంక టయ్య పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నిండు నూరేళ్లు నూతన దంపతులు ఆయురా రోగ్యాలతో, సిరిసంప దలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బి ఓబులయ్య పాల్గొన్నారు.

మానవాళికి మార్గదర్శకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర–పులివెందుల: మానవాళికి మార్గదర్శ కులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని వక్తలు కొనియాడారు. పులివెందుల పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత 68వ వర్ధంతి వేడుకలు వివిధ రాజకీయపార్టీలతో పాటు స్వచ్ఛంద సంస్థలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్క ర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ జీవిత చరిత్ర, జీవితాశయం తదితర అంశాలను వక్తలు వివరించారు. అంబేద్కర్ అడుగుజాడల్లో పయనించి దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు కోరారు.

వైసీపీ ఆధ్వర్యంలో..: పులివెందుల పట్టణంలో

శుక్రవారం వైసీపీ అధ్వర్యంలో వైసీపీ నాయకులు అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాతబస్టాండు కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో: స్థానిక కాంగ్రెస్

పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ధ్రువకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ధ్రువకుమార్‌రెడ్డి మాట్లాడుతూ స్వీయ ప్రతిభకు అంబేద్కర్ నిలువెత్తు నిదర్శనమ న్నారు. ఆయన స్వయంగా బ్రాహ్మణ స్త్రీని వివాహమాడి కులాంతర వివాహలను ప్రోత్సహించారన్నారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్‌రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, తువ్వపల్లి రాజారెడ్డి, గుండ్రెడ్డి దీక్షిత్‌రెడ్డి, ప్రసాద్‌యాదవ్, సాయికుమార్ పాల్గొన్నారు.

స్నేహితఅమృతహస్తం ఆధ్వర్యంలో : పులివెం దుల పట్టణంలో శుక్రవారం స్నేహితఅమృతహస్తం సేవా సమితి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాతబస్టాండు కూడలి సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సేవా సమి తి అధ్యక్షుడు రాజు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు కోళ్ల భాస్కర్, ఉద్యోగులు, ఫెడరేషన్ నాయకులు రామకృష్ణ, రవీంద్ర, హరినాథ్ మునిబాబు తదితరులు పాల్గొన్నారు.

వేలూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో: పులి

వెందుల పట్టణంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధికార మాజీ ప్రతినిధి వేలూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మానవతావాది అన్నారు. ప్రజాస్వామ్యం, సామ్యవాదం, గణతంత్ర రాజ్యం, భౌతికవాదం అను నాలుగు స్తంబాల మీద స్వేచ్ఛా సమానత్వం, న్యాయం, సౌభ్రాతత్వం, పునాల మీద రాజ్యాంగ సౌఆన్ని ఆయన ఆవిష్కరించారని తెలిపారు. కార్య క్రమంలో కాంగ్రెస్‌పార్టీ పులివెందుల మండల సమ న్వయ కర్త కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, శివ పాల్గొన్నారు.

ఉర్దూ ఉన్నత పాఠశాలలో.. : స్థానిక

ఇస్లాంపురం ఉర్దూ ఉన్నత పాఠశాలలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ససందర్భంగా ఆయ న జీవితాన్ని, సంస్కరణలను దేశం కోసం చేసిన విశేష సేవలను స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన అంబేద్కర్ వర్ధంతి సంస్మరణ సభలో ప్రధానోపా ధ్యాయులు బండి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం మరియు మానవ హక్కుల కోసం చేసిన పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఆయ న చేసిన న్యాయ, సామాజిక, ఆర్థిక సంస్కరణలు ఇంకా భారతీయ సమాజంలో ప్రతిఫలిస్తున్నాయని, సమాజం లో సమానత్వాన్ని, భక్తిని, గౌరవాన్ని వ్యాప్తి చేసేందుకు మనందరం ముందడుగు వేయా లని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు సనావుల్లా, అబ్దుల్ లతీఫ్, యూనస్, ఇక్బాల్, నరసింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేంపల్లెలో: వేంపల్లిలో శుక్రవారం రాజ్య సభ

మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ నేడు ప్రతి భారతీయుని కర్తవ్యమన్నారు. స్వయం కృషి, స్వీయ ప్రతిభ కు అంబేద్కర్ నిలువెత్తు నిదర్శనమన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగరాజు, ఐచర్ రమణ,వినయ్, వెంక టేష్,మాష్,బాలం సుబ్బ రాయుడు, ఆరుసేర్ల సుబ్బ రాయుడు తదితరులున్నారు.

గోపవరంలో : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని దళిత హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు చుక్కా వీరభద్ర స్మరించుకున్నారు.శుక్రవారం మండ లంలోని చుక్క వాండ్లపల్లెలో డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యం లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హరినాథ, రమనయ్య, సురేష్, వెంకటేష్, రమణయ్య, రామ తులసి, రెడ్డమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ 108 డ్రైవర్ మృతి

విశాలాంధ్ర–రామాపురం: కర్నూలు చిత్తూరు 40వజాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వలచెరువు ఘాట్ రోడ్డులో రెండో మలుపు వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో 108 డ్రైవర్ రమేష్ బాబు (35) శుక్రవారం చికిత్స పొందుతూ కడప రిమ్స్‌లో మృతి చెందినట్లు ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారుపోలీస్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.బ్రహ్మంగారిమఠం మండలం గ్రామానికి చెందిన ఎస్ రమేష్ బాబు 108 వాహనం డ్రైవర్ గా పని చేస్తున్నాడు. వాహనం మరమ్మతులు చేయించుకుని తిరిగి వాహనంలో ములకలచెరువుకు వస్తూ ఉండగా గువ్వలచెరువు రెండవ మలుపు వద్దకు రాగానే ఆవులు రోడ్డుకు అడ్డంగా రావడంతో వాటిని తప్పించబోయి సైడ్ ఉన్న డివైడర్ కొండను ఢీకొంది. ఈ సంఘటనలో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆదర్శ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

విశాలాంధ్ర–రామాపురం: మండలంలోని ఆదర్శ పాఠశాలల్లో శనివారం ఉదయం 9 గంటలకు తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల చదువుపట్ల వివిధ అంశాల పైన పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలపై ఉపాధ్యా యులతో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి తప్పకుండా తల్లిదండ్రులు హాజరుకావాలని ఆమె కోరారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర – ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఒంటిమిట్ట తాసిల్దార్ రవణమ్మ పిలుపునిచ్చారు ఒంటిమిట్ట మండలం గొల్లపల్లిలో శుక్రవారం తాసిల్దార్ ఆధ్వర్యం లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలో రైతులకు ఏమైనా భూ సమస్యలు ఉంటే 45 రోజుల్లో పరిష్కరిస్తా మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కేఆర్ఎం ప్రసాద్ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రెండో పట్టణ ఎస్ఐగా గాయత్రి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె రెండో పట్టణ ఎస్ఐగా గాయత్రి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న రవి కుమార్ పిటిఎం మండలంకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో మదనపల్లె 2టౌన్ కు వచ్చినట్లు ఎస్ఐ గాయత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పిఎస్ పరిధిలో శాంతిభద్రతలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. ముఖ్యంగా మహిళల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. అనంతరం డిఎస్పి కొండయ్య నాయుడును కలిసి జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో లిక్విడ్స్ మరియు ఫిల్టర్స్ అందజేత

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాలతో పీలేరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి 26 వాటర్ ప్లాంట్ల నందు పనిచేయుచున్నటువంటి సిబ్బందికి లిక్విడ్స్ మరియు ఫిల్టర్స్ అందజేసి వాటర్ ప్లాంట్ల నందు బిగించడం జరిగింది. రిపేరు ఉన్న వాటిని గుర్తించి సమస్యను పరిష్కరిస్తూ ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించే క్రమంలో భాగంగా పీలేరు గ్రామపంచాయతీ ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని పీలేరు పంచాయతీ ఈఓ గురుమోహన్ తెలిపారు. ఈ మేరకు పీలేరు టీడీపీ యూత్ నాయకులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

పోతు గుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రాజంపేటలోని బైపాస్ రోడ్డు నందు గల అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్, కర్నూలు ఎన్నికల అధికారి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సామాజిక సమరసత ఇది మా నినాదం కాదు మా నిబద్ధత పేర్కొన్నారు. దళిత జాతి తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన డాక్టర్ అంబేద్కర్ ప్రాత:స్మరణీయుడు. ఆయన చూపిన బాటలో, చేసిన బాసతో నిరంతరంగా ముందుకు సాగాలన్నారు.ఆయన వర్ధంతి సందర్భంగా ఈ సంకల్పం ప్రతి ఒక్కరూ తీసుకోవాలని,అదే ఆయనకు మనమిచ్చే నిజమైననివాళులు అని అన్నారు. దేశానికి చేసిన సేవలు ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో వర్చువల్ రియాలిటీ అనే అంశంపై కార్యక్రమం

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె కళాశాల నందు ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ ఇంటరాక్షన్ సెల్ వారు వి.డి.టి ఈడియు తంత్ర ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూర్ వారి పరస్పర సహకారంతో "అగ్మెంటెడ్ రియాలిటీ మరియు వర్చువల్ రియాలిటీ" అనే అంశంపై ఒక్కరోజు హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధిగా బెంగళూరుకు చెందిన వేణు శ్రీనివాస్, డైరెక్టర్, దీపక్ కుమార్, డైరెక్టర్ మరియు వినోత్, ఇన్స్ట్రక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ వేణు శ్రీనివాస్ మాట్లాడుతూ అగ్మెంటెడ్ రియాలిటీ అనేది ఒక భౌతిక, వాస్తవ ప్రపంచ పర్యావరణ వీక్షణ సాంకేతికత. దీని అంశాలు ధ్వని, వీడియో, గ్రాఫిక్స్ లేదా జిపిఎస్ డేటా వంటి కంప్యూటర్ - జెనరేటెడ్ సెన్సరీ ఇన్‌పుట్ ద్వారా అభివృద్ధి చేయబడతాయి. ఈ సాంకేతికత ద్వారా మనిషి చూసే దృశ్యంలో ఊహాత్మక వస్తువులను ప్రవేశపెట్టినట్లు, ఉన్న దృశ్యంలో వస్తువులను తొలగించినట్టు చూపెట్టవచ్చు. ఇది ఒక కంప్యూటర్ సిస్టం ద్వారా నిరంతరం జరిగే ప్రక్రియ, దీని ఫలితంగా మనిషి చూసే దృశ్యాన్ని వేరే దృష్టికోణంలో చూడగలిగే అవ కాశాన్ని ఇది మనకి అందిస్తుంది. దీనికి భిన్నంగా, వర్చ్యువల్ రియాలిటీ సాంకేతికతో మనిషి చూసే వాస్తవ దృశ్యాన్ని పూర్తిగా కంప్యూటర్ ద్వారా కల్పిత దృశ్యంతో భర్తీ చేస్తుంది. ఇలాంటి సాంకేతికత ద్వారా విద్యార్థులలో గ్రాఫిక్స్ లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడంలో సహకరిస్తాయని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్, ఈవెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ స్వప్నిల్ జైస్వాల్, కోఆర్డినేటర్ డాక్టర్ వి. నవీన్ మరియు వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు మరియు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌చే రక్తదాన శిబిరం

విశాలాంధ్ర- పీలేరు: శుక్రవారం ఐసిఐసి బ్యాంకు యానివర్సరీ సందర్భంగా బ్యాంకు సిబ్బంది పీలేరు ప్రభుత్వాసుపత్రి. యందు రక్తదాన శిబిరం నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ వెంకట నాగరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 6 వ తారీఖు న దేశ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పీలేరు ప్రభుత్వాసుపత్రి బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్, డాక్టర్ నాగవేణి, ఆర్ యం ఓ డాక్టర్ సరస్వతి టెక్నీషియన్ మునాఫ్ బ్యాంకు మేనేజర్ వెంకట నాగరాజు మరియు నరహరి పాల్గొన్నారు.

మార్గదర్శి అంబేడ్కర్: ఎమ్మెల్యే షాజహాన్

విశాలాంధ్ర-మదనపల్లె: అత్యుత్తమ రాజ్యాంగ రచన ద్వారా నూట నలభై కోట్ల మంది భారతీయుల్ని నడిపిస్తున్న మహా మార్గదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ అని, ఆయన 68వ వర్ధంతి సభలో మదనపల్లె ఎమ్మెల్యే యం. షాజహాన్ బాషా స్పష్టం చేశారు. శుక్రవారం మదనపల్లె రూరల్ మండలంలోని జి.యం.ఆర్. పాల్ టెక్నిక్ కళాశాల నందు, ఆకళాశాల ప్రిన్సిపాల్ ఓబులేసు అధ్యక్షతన జరిగిన డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ వర్ధంతి సభకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈసందర్భంగా ఆయన అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేడ్కర్ జీవితంలోని ముఖ్య ఘట్టాలను ఆయన విద్యార్థులకు వివరించారు. అనంతరం దళిత శంఖారావం ఎడిటర్ యమలా సుదర్శన్, భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) నేత పీటీయం శివప్రసాద్ లు మాట్లాడుతూ అంబేడ్కర్ దేశానికి చేసిన బహుముఖ సేవల్ని కొనియాడారు. ఈకార్యక్రమంలో కళాశాల సిబ్బంది శ్రీనివాసులు రెడ్డి, రాజేష్, కోటిరెడ్డి, నటరాజ్ లతోపాటు టీడీపీ నాయకులు కత్తి లక్ష్మన్న, వేణు, బాస్ నాయకులు మోహన్, రెడ్డెప్ప, రెడ్డిప్రసాద్, ఇర్ఫాన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి కార్యకర్తల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే చైతన్య, తెదేపా ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం నియోజకవర్గ పరిధిలోని ఎన్డీఏ కూటమి పార్టీల కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఉద్ఘాటించారు. కమలాపురం పట్టణంలోని తెదేపా కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం కూటమి శ్రేణుల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. గత ఎన్నికల్లో గెలుపుకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలను ఈ సందర్భంగా వారు అభినందించారు. అనంతరం వారు మాట్లా డుతూ ఎన్డీఏ కూటమి శ్రేణుల విశేష కృషి ఫలితంగానే ఈ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో తెదేపా జెండాను ఎగురవేయడం జరిగిందని గుర్తుకు తెచ్చారు. సమస్యలపై ఎల్లవేళలా తమను సంప్రదించవచ్చునని వారు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన, బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, ఆయా పార్టీల ఆరు మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

సమాజ సేవకు అందుబాటులో ఉండాలి

- జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సమెరిటన్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో కడపలోని పలు ప్రదేశాల్లో ఉన్న 50 మంది నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితి వ్యవస్థాపకుడు ఎన్ఎస్.ఎస్. వాలంటీర్ అశోక్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో చలి ఎక్కువ కావడంతో నిరాశ్రయులు కొంత ఇబ్బంది ఎదుర్కొం టున్నారని దాన్ని దృష్టిలో ఉంచుకొని వీరికి ఉపయోగపడేలా ఈ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమరిటన్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు భరత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు వీలైనంత సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లైన విజయ్, కాశి, సాగర్, సురేంద్ర, గణేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా ఛానల్స్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాషా మీద కొన్ని యూట్యూబ్ ఛానల్స్‌లో అవాస్తవాలు ప్రచారం చేస్తూ మదనపల్లి అభివృద్ధికి ఆటంకం కలిగించేలా ఉన్నాయని, అభిమానులు, నియోజకవర్గ ప్రజల మనోభావాలు దెబ్బతినేలా కథనాలు రాస్తున్న చానల్స్ నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని, తెలుగుదేశం ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే లా ప్రేరేపిస్తున్న వైసిపి కోవర్టులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రెడ్డి రాయల్, గురునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ కళ వెంకటరమణకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో చలపతి, శివానంద నాయక్, జీవి నాయుడు, అన్సర్, పెద్ద సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

అకేపాటి అమర్ నాథ్ రెడ్డికి

గజమాలతో ఘన స్వాగతం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజంపేట శాసనసభ్యులు అకేపాటి అమర్ నాథ్ రెడ్డి శుక్రవారం ఉదయం చేపట్టిన 22 వ తిరుమల పాదయాత్ర కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రైల్వేకోడూరు మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు,వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి దుశ్శాలవ కప్పి గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరన్న అన్నమయ్య కాలిబాట అభివృద్ధే లక్ష్యంగా భక్తిశ్రద్ధలతో 22 సంవత్సరాలుగా తిరుమల పాదయాత్ర కొనసాగిస్తున్నారని కొనియాడారు.మానసిక ప్రశాంతతకు పాదయాత్రలు నిలయాలన్నారు. పుల్లంపేట జెడ్పిటిసి రామనాథం, వైసిపి నాయకులు విజయ్ కుమార్ రెడ్డి,నగిరిపాడు శివారెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని పాదయాత్ర భక్తులకు స్వాగతం పలికారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల పట్టణంలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు అన్వర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాన హక్కులకై పోరాడి భారత రాజ్యాంగాన్ని నిర్మించిన స్వాతంత్ర సమరయోధుడు అంబేద్కర్ అని, ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముజాహిద్, ఆషిఫ్, శీను, సోహెల్ పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర- పీలేరు : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దెల.అమృత్ తేజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూసఫ్, ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ నాయకులు వినోద్,ఇమ్రాన్, లోకేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

యోగ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- పీలేరు: యోగ శిక్షణ కేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. శిక్షణ కేంద్ర నిర్వాహకులు డా. సుధాకర్ రాయల్, పి.వి.ఎస్ లక్ష్మి ఆయనకు పూల బుక్కేలతో ఘన స్వాగతం పలికారు.ఆయన మాట్లాడుతూ యోగా దైనందిన జీవితంలో ఒక భాగం కావాలని అన్నారు. రోజువారి కార్యక్రమంలో భాగంగా మనిషి ఎన్నో ఒత్తిళ్లకు గురై మానసిక శారీరక రుగ్మతలకు గురై జబ్బుల బారిన పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.యోగ ధ్యానం ఆసనాలతో మానసిక శారీరక రుగ్మతల నుంచి ఉపశమనం పొందటమే కాకుండా మంచి శారీరక దేహ దారుఢ్యం కలుగుతుందని తద్వారా మనిషి ఆరోగ్యంగా ఉల్లాసంగా జీవనం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ తోపాటు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేష్‌ని కలిసిన మేడా విజయ శేఖర్ రెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ని శుక్రవారం అమరావతి లోని ఉండవల్లి స్వగృహం నందు తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గంలోని పలు అభివృద్ధి రాజకీయ సమస్యలను మేడా విజయ శేఖర్ రెడ్డి మంత్రి నారా లోకేష్ కి తెలియజేశారు. దానికి మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి తప్పకుండా సమస్యలన్నీ తీరుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నారా లోకేష్ స్పందిస్తూ మీరు నిరంతరం ప్రజల్లో తిరిగి పార్టీని మరింత ముందుకు తీసుకుపోవాలని మేడా విజయ శేఖర్ రెడ్డికి సూచించారు. ఈ భేటీలో లేబాక గ్రామ సర్పంచ్ లంకాయ గారి నరసయ్య, టంగుటూరి ఎంపిటిసి భువనబోయిన పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో పోరాటం కొనసాగిద్దాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పోరాటం కొనసాగిద్దాం అని దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు మోడి శివయ్య పిలుపు నిచ్చారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం కొర్లకుంటలో అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ అంబేద్కర్ 6 డిసెంబర్ 1956 లో తుది శ్వాస విడిచారన్నారు.ఆయన పోరాటం అంతా బహు జనుల రాజ్యాధికారం దిశగానే కొనసాగిందన్నారు. అస్పృశ్యతా నివారణ నా ధ్యేయం నా జన్మహక్కు అని నినదించేవారన్నారు. అణగారిన ప్రజలు ఆర్ధికంగా, రాజకీయంగా బలపడనిదే వారి సమస్యలకు పరిష్కార మార్గం దొరకదని బావించే వారన్నారు. అణగారిన ప్రజల గుండేల్లో దివ్వెలు వెలిగించిన భానుడు అన్నారు.ఈ కార్యక్రమంలో మోడి మహేంద్ర, ఉదయ్,సూరి,లక్ష్మయ్య కొర్లకుంట గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

చైతన్య వీరుడు బాబాసాహెబ్ అంబేద్కర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజలకు సర్వ సకల హక్కులను కల్పించిన మహనీయుడు చైతన్య వీరుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సిద్ధవటం జిల్లా పరిషత్ హై స్కూల్లో దళిత గిరిజన విజ్ఞాన వేదిక విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీల విజేతలకు పోతురాజు సుభాష్ బాబు హరి కొండయ్య ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివార్జున కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు ఉపేంద్ర శ్రీరాములు సోనియా నర్సింగ్ కళాశాల వ్యవస్థాపక చైర్మన్ లు జ్ఞాపకాలు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతి నిధులు లోకేష్ మునయ్య, భాస్కర్, పెంచలయ్య పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెట్టుబడులతోనే యువతకు ఉపాధి

శుభమస్తు షాపింగ్ మాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటైన శుభమస్తు షాపింగ్ మాల్ ను కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డిలు శుక్రవారం జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్టుబడులతోనే యువతకు ఉపాధి లభిస్తుందని, అతిపెద్ద షాపింగ్ మాల్ ఏర్పాటు కావడం శుభ పరిణామమే అన్నారు. నాణ్యతతో కూడిన వస్త్రాలు అమ్మకాలు నిర్వహించి నప్పుడే, ప్రజలు కొనుగోలు చేసే అందుకు మొగ్గు చూపుతారని అన్నారు. అనంతరం షాపింగ్ మాల్ లో వస్త్రాల నాణ్యతను పరిశీలించి, వాటి ధరలనుఅడిగి తెలుసుకున్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు :ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గ్రామీణ ప్రాంతాల్లోని భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం ప్రారంభించిందని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారము నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 6వ తేది నుండి జనవరి 7వ తేది వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందన్నారు. ఈ రెవెన్యూ సదస్సులు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఆయా గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు తమ భూములను సంబంధించిన సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తెస్తే సమస్యలు అప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులో ఆర్డీఓ, ఎమ్మార్వో, సర్వేయర్, వీఆర్ఓలు పాల్గొని సమస్యలుంటే అప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, వెంకట కొండయ్య, కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు శ్రద్ధాంజలి ఘటించిన విజయజ్యోతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని, శుక్రవారం కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత విశేషాలను గుర్తు చేశారు. ఆయన నాయకత్వంలో 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం సిద్ధమైందన్నారు. అంబేద్కర్ ఆశయాలను పాటించడం ద్వారా సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం నెలకొల్ప వచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమీషనర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ కమీషనర్ వి.మలికార్జున పట్టణ పర్యటణలో భాగంగా శుక్రవారం నాడు స్థానిక ఎర్రన్న కొట్టాలు మరియు డ్రైవర్ కొట్టాలు కొర్రపాడు రోడ్డు నందు పర్యటించారు. ఈ సంధర్భంగా అక్కడి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. అనంతరం అక్కడి ప్రజలతో చెత్త సేకరణ మరియు మంచినీటి సరఫరా మరియు వీధి దీపాల సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే డ్రైవర్ కొట్టాలు నందు గల చెత్త పాయింట్‌ను పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ వి.సుబ్బరాయుడు పాల్గొన్నారు.

పింఛన్ పెంచడం వికలాంగులకు ఎంతో ఊరట

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వికలాంగులకు పెన్షన్ పెంచడం వల్ల వారికి ఎంతో ఊరట కలిగిందని కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి అన్నారు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కడప జిల్లా వైయస్సార్ ప్రెస్ క్లబ్ 6 తేదీన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ జిల్లాలోని అనేక సమస్యల తో ఉన్న వికలాంగులకు పెన్షన్ 3000 నుండి 6000 పెంచడం జరిగింది. అలాగే పదివేలు 15000 కూడా పెంచడం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చాక వికలాంగుల మీద జనవరిలో వికలాంగుల పెన్షన్ కొత్తగా అప్లై చేసుకున్నవారు అప్లై చేసుకోవచ్చు. అనంతరం వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. మధ్యాహ్నం అన్నదానము బస్సు పాసులు కావలసినవారు రేషన్ కార్డు ఆధార్ కార్డు సదరం సర్టిఫికెట్ వికలత్వం మూడు ఫోటోలు వెంట తీసుకొని రావాల్సిందిగా కోరుచున్నాము బస్సు పాసులకు ఆర్టీసీ వాళ్లు వచ్చి 100 రూపాయలు చెల్లిస్తే బస్సు పాసులు ఇస్తారు ట్రై సైకిల్లు, వీల్ చైర్లు పంపిణీ కార్యక్రమం ఉంటుందికనుక జిల్లాలోని వికలాంగుల అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాం. జిల్లా అధ్యక్షుడు డి మాతయ్య, జిల్లా కోశాధికారి కుమార్, జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, నగర అధ్యక్షుడు ప్రసాదు, నగరా కార్యదర్శి ఆరిపుల్ల,వాసు తదురులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు పావలా వడ్డీకే రుణాలు ఇవ్వాలి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర- కడప రూరల్ : ఆటో కార్మికులకు ఈ చలానాలను రద్దు చేయాలి. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి. ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. డిమాండ్ చేశారు. శుక్రవారం ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటియుసి అనుబంధం కడప జిల్లా సమితి సమావేశం కడప నగరంలోని హెూచిమెన్ భవన్ ఏఐటీయూసీ ఆఫీసులో ఏపీ ఆటో డ్రైవర్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా అధ్యక్షులు వై. హరి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ కడప జిల్లా నాయకులు బి.పుల్లయ్య, నాగిరెడ్డి, నారాయణస్వామి, పీరయ్య ,రవి, చంద్ర,శివరాం, రాంబాబు, శ్రీనివాసులు, సోను,శివ కృష్ణ రాజు,పి.ఎల్లయ్య. రామాంజనేయులు,జిలానీ బాషా, శ్రీను, పి. దస్తగిరి, ఎస్. ఖాదర్ భాషా, జి.రమణ, ఎస్ మహబూబ్ బాషా, నూరుల్లా, అబ్దుల్లా, బాబయ్య,ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఎస్సార్‌ఐటీలో ఐఓటి, రోబోటిక్స్ ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు ఐఓటి అండ్ రోబోటిక్స్ ల్యాబ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డా.పాండురంగన్ రవి, చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డిలచే ప్రారంభించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ ల్యాబ్ ఏర్పాటుచేయడం ద్వారా విధ్యార్థులకు రోబోటిక్స్ మీద అవగాహన కలిగి భవిష్యత్తులో ఉద్యోగ సాధన కొరకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు. చైర్మెన్, కరస్పాండెంట్ మాట్లాడుతూ నేటి విద్యా పరిస్థితులకు అనుగుణంగా మా కళాశాల నందు ఈ ల్యాబ్ ఏర్పాటుచేసినందుకు గర్వకారణంగా ఉందని అంటూ విధ్యార్థులు ఈ ల్యాబ్‌ను సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ వెంకటేశ్వర రెడ్డి, సి.ఎస్.ఈ హెచ్‌ఓడి డా.వై. సుబ్బారెడ్డి, ఈసీఈ హెచ్‌ఓడి డా.శివ, సివిల్ హెచ్‌ఓడి సురేష్ బాబు, మెకానికల్ హెచ్‌ఓడి డా.నారాయణ రెడ్డి, హెచ్‌అండ్‌ఎస్ హెచ్‌ఓడి రాజశేఖర్ రెడ్డి, ఎంబిఏ హెచ్‌ఓడి షబానాబి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి అంబేద్కర్ :రాచమల్లు

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: భారతజాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి కొనిఆడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా రాచమల్లు మాట్లాడుతూ దేశం యొక్క తలరాతను రాయడమే రాజ్యాంగాన్ని రచించడం అన్నారు. అంబేద్కర్ యావత్ భారతావని గుర్తించుకొని ఆయన కీర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, మన్నే సత్యం, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

చుక్కల భూముల రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండలం చిలమకూరు గ్రామ పరిధిలో సాగులో లేని చుక్కల భూముల రిజిస్ట్రేషన్లను వెంటనే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల డిప్యూటీ తాహసీల్దార్ యామినికి ఓ వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సదరు భూముల్లో 12 ఏళ్లుగా పంటలు సాగుచేస్తున్న రైతులకు మాత్ర మే డాట్ ల్యాండ్ 22ఎ కింద రిజిస్ట్రేషన్ సౌకర్యం ఉన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కానీ ఇక్కడ గతంలో కర్ణము గా వ్యవహరించిన పకీరారెడ్డి అనే వ్యక్తి తన కుమారుల పేరిట డీకేటీ భూములు, చుక్కల భూముల అడంగళ్ నమోదు చేయించడం జరిగిందని ఆయన ఆరోపించారు. గతంలో ఇక్కడ పని చేసిన తాహసీల్దార్లతో లాలూచీ పడి సదరు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగించారని ఆయన పేర్కొన్నారు. పకీరారెడ్డి కుమారులు యానాదులకు ప్రభుత్వం కేటాయించిన స్థలాలను దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోనే అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆధ్వర్యంలో భీరావ్ రాంజీ అంబేద్కర్ (డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు ముందుగా డాక్టర్.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కార్యదర్శి పీరయ్య, సిపిఐ సీనియర్ నాయకులు జర్నలిస్టు నారాయణ, పాఠశాల ప్రిన్సిపల్ హరి, బసిరెడ్డి ఉమామహేశ్వరరావు, విజయ్ తుల్లా పాఠశాల సిబ్బందితో పాటు పలు ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు దళిత సంఘం నాయకులు అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

పెర్నపాడులో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర - వేముల : రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టినటువంటి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగపరుచుకోవాలని పులివెందుల తాలూకా స్పెషల్ అధికారి జి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈరోజు ధర్నా పాడులో నిర్వహించినటువంటి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఆయన రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని సూచించారు. తాసిల్దారు ఇంద్రాణి మాట్లాడుతూ రైతులు తమ సమస్య లను ఈ రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరిం చుకోవాలని తెలియపరిచారు. ఈ సందర్భంగా పెర్నపాడు రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతులు తమ సమస్యలు సంబంధించి అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి డిప్యూటీ తాసిల్దార్ జగదీష్ బాబు ఆర్ ఐ ల క్ష్మి ప్రసన్న వి ఆర్ ఓ రమాదేవి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

..వేడుకచూద్దాం

(మొదటి పేజీ తరువాయి) అన్న సిద్ధాంతాలతో ప్రభుత్వము ముందుకెళ్తోంది. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వాలు ఎంత కృషిచేసినా ఏదో ఒక ప్రాంతంలో కొంత మంది చిన్నారులు బాల కార్మికులుగా కనిపిస్తూనే ఉన్నారు. తల్లిదండ్రుల ఆర్థిక విహీనత వల్ల కొన్నిచోట్ల బాల్యం మసక బారుతుంది. ఈ పరిస్థితి రాకుండా ఉండేందుకు ఎన్డీఏ ప్రభుత్వం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి శ్రీకారం చుట్టింది. ఈ వేడుక ద్వారా మంచి ఫలితాలు సాధించాలని ఆశిద్దాం.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

విశాలాంధ్ర-రాయచోటి: డా.బాబా సాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. లౌకిక రాజ్య స్థాపనే లక్ష్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగ బద్ధంగా హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కిందన్నారు. భారత జాతిని జాగృత పరిచిన ఆదర్శమూర్తి, మహోన్నత వ్యక్తి అని అన్నారు.

అణగారిన వర్గాల పోరాటయోధుడు అంబేద్కర్: దేశంలో అణగారిన వర్గాల అభివృద్ధికి వారి హక్కుల కోసం పోరాటాలు చేసిన యోధుడు డాక్టర్ అంబేద్కర్ అని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధీర్ కుమార్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో సంఘం నేతలు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం. సుధీర్ కుమార్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనం నుండే కుల వివక్షను, అణచివేతలను అనుభవించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ వాది, విశ్రాంత ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి నేతలు సుధాకర్, శ్రీనివాసులు, పెద్ద గంగయ్య లతో పాటు, దళిత విశ్రాంత ఉద్యోగులు రామచంద్రయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానంలో రూముల మరమ్మతు పనులు ప్రారంభం

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం పరిధిలో ముందు బాగానవున్న రూములను శిథిలావస్థలో ఉండడంతో వాటిని తొలగించి మంచి అక్కడ నూతన రూములను ఏర్పాటుకు కోసం దేవస్థానం ఫిట్ పర్సన్, శంకర్ బాలాజీ ఆయన ప్రత్యేక చొరవ చూపించి రూములను తొలగించి పనులను ప్రారంభించారు. ఆలయ పరిధిలోనే రూములు శిథిలావస్థలో ఉండడంతో ప్రమాదానికి పొంచి రూములను తొలగించి వ్యాపార కోసం భక్తులకు అనుకూలంగా ఉండాలని భక్తులకు ఇబ్బంది కలగకుండా వ్యాపారస్తులకు కూడా చక్కటి రూములను ఏర్పాటు చేసి వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఆలయ ప్రత్యేక ఉండే విధంగా చూడదానికి చక్కగా ఉండే విధంగా ఒక పద్ధతిగా ఏర్పాట్లను చేయడం జరుగుతుం దన్నారు కొన్ని ఏళ్లగా రూములు ఉండటంతో మట్టి రూములు రావడం వర్షం కురిపించిన వ్యాపారవేత్తలు అవస్థలు పడుతున్నారని వారి స్థానాలలో ప్రత్యేకంగా రూములను ఏర్పాటు చేసి వ్యాపారాలకు అందించేందుకు కృషి చేస్తున్నామని ఈ అభివృద్ధి పనులకు సహకరించిన స్థానిక ప్రజలు గ్రామస్తులు వ్యాపారవేత్తలు దేవదాయ శాఖ సహాయ సహకారాలతో ముందుకు పోతున్నామని ఆయన పేర్కొన్నారు. అందులో రాబోయే రోజుల్లో దేవస్థానం దర్శన ప్రాంతాలను శుభ్రంగా ఉండే విధంగా భక్తులు చూసేందుకు సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.

.. సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

(మొదటి పేజీ తరువాయి) ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి బాధితులు అధిక సంఖ్యలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజరై మంత్రివర్యులకు అర్జీలు సమర్పించారు.

ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్: రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు 29 కోట్లతో మంజూరైన క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణం లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణానికి సంబంధించి ఆసుపత్రి వైద్యాధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య నూతన జిల్లాలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం చేపట్టడం ఎంతో శుభ పరిణామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నమయ్య నూతన జిల్లాకు 29 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు చేయడం జరిగిందని, ఈ యూనిట్ నిర్మాణాన్ని త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం పూర్తయితే రోడ్డు ప్రమాదాలకు గురైన క్షతగాత్రులకు, ఇతర అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

..పర్యటన ఏర్పాట్లను వేగవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి) అమలు చేస్తున్న మెగా పేరెంట్స్ - టీచర్స్ సమావేశాల కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పాల్గొననున్న సందర్భంగా స్థానిక మున్సిపల్ హై స్కూలు (మెయిన్) నందు ఏర్పాట్లు, నిర్వహణపై అధికారులతో కలిసి పర్యవేక్షించారు. తొలుత పాఠశాలలోని అన్ని తరగతి గదులను, సభా ప్రాంగణం, సభా వేదిక ఏర్పాటు తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని తగు సూచనలు, ఆదేశాలను జారీచేస్తూ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మధ్యాహ్న భోజన ఏర్పాట్లను, భోజన మెనూ ను, మధ్యాహ్న భోజన సహపంక్తి భోజన ఏర్పాట్ల ను పరిశీలించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యార్థినీ విద్యార్థుల తో ముఖాముఖి కార్యక్రమం సందర్భంగా కార్యక్రమ ఏర్పాటుకు తరగతి గదులను పరిశీలించి, విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడారు. అలాగే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అధిక సంఖ్యలో విద్యార్థులు, తల్లి దండ్రులు, ప్రజలు రావడం జరుగుతుందని త్రాగునీటి వసతి, షామియాన, టెంట్లు, కుర్చీలు, మైక్, పీఏ సిస్టం తదితరాలు ఏర్పాట్లు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అన్నారు. సదరు కార్యక్రమం ఆహ్వాన పత్రిక ప్రోటోకాల్ ప్రకారం అందరికి పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డీఈవో మీనాక్షి, జిల్లా ఉపాధి కల్పన అధికారి సురేష్, డిసెబుల్డ్ సంక్షేమ శాఖ అధికారి కృష్ణ కిషోర్, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, డిఎంహెచ్ఓ నాగరాజు, సమాచార శాఖ ఏడి వేణుగోపాల్ రెడ్డి, డీఈవో మీనాక్షి, స్కూల్ హెచ్.ఎం. నాగమణి, మున్సిపల్ హెల్త్ ఆఫీసరు చంద్రశేఖర్, పోలీస్ అధికారులుపాల్గొన్నారు.

సచివాలయంలో గ్రామ రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర -సుండుపల్లె: మండలంలోని బూడిద గుంటరాచపల్లి సచివాలయం నందు శుక్రవారం మొదటి గ్రామ రెవెన్యూ సదస్సును అధికారులు నిర్వహించారు. ఈ సదస్సుకు మండల ప్రత్యేక నోడల్ అధికారి జయరాముడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులకు ఉన్నటువంటి భూ సమస్యల పరిష్కారము కొరకు, గ్రామ పరిధిలో ఉన్నసమస్యలను పరిష్కరించే దిశగా ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ రెడ్డన్న మాట్లాడుతు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అర్జీల పరిష్కారం కొరకు ప్రత్యేక కంప్యూటర్ టేబుల్ ఏర్పాటు చేసి,రైతులకు సంబంధించిన అన్ని రికార్డులను రెవెన్యూ సదస్సు లోనే పరిష్కరిస్తున్నట్లు తెలియజేశారు. మండల దేవాదాయ శాఖ అధికారి నారాయణస్వామి మాట్లాడుతూ ఒంటి కొండ మహేశ్వర స్వామి భూమిని సర్వేనెంబర్ 313 లో రెండు ఎకరాల ఆరు సెంట్లును పి వెంకట సుబ్బారెడ్డి ఆక్రమించుకున్నాడని 1బి మరియు అడంగల్ పట్టాదారులు పేర్లతో ఉన్న వాటిని గుర్తించి దేవాదాయ శాఖకు భూములను అన్యక్రాంతం కాకుండా చూడాలని వీఆర్వోకు ఫిర్యాదు చేశారు.

..ప్రభుత్వకార్యాలయాలు

(మొదటి పేజీ తరువాయి) జరిగింది. ఇలాంటి వారు కొందరు పనీపాటా లేకపోయినా ప్రభుత్వ కార్యాల యాల్లో తిష్ట వేస్తున్నారన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఇతరులు పనులపై వచ్చి వేచి ఉంటారన్న స్పృహ లేకుండా వ్యవహారం చడం చర్చకు దారితీస్తోంది. అధికారులు, ఉద్యోగులు ఇప్పటికైనా సమయం విలువను గుర్తెరిగి కాలక్షేప రాయుళ్లను నియంత్రిం చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

..పోరాటం చేయాలి

(మొదటి పేజీ తరువాయి) విస్తరించబడటమే. అణగారిన వర్గాల కోసం ఆయన గుండె దివ్వెలు వెలిగించిన భానుడు. భారత రాజ్యాంగ రూపకల్పనలో లౌకిక సామ్యవాద ప్రజాస్వామ్య భావాలను బౌద్ధ తాత్విక దృక్పథంతో మేలవించారు. అంబేద్కర్ పోరాటమంతా బహుజనుల రాజ్యాధికార దిశగానే సాగింది. అంబేద్కర్ త్యాగ జీవితమే బహుజనులకు దిక్సూచిగా చేసుకుని నడవాల్సిన అవసరముందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి గారు నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ గారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లికార్జున మద్దిలేటి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కె, మునెయ్య జి.నాగేశ్వరరావు, సిపిఐ సీనియర్ నాయకు లు సావంత్ సుధాకర్ చంద్రగుప్త పాల్గొన్నారు.

మానవత్వానికి నిలువెత్తు రూపం బి.ఆర్ అంబేద్కర్ :టీడీపీ యువనేత రితేష్ రెడ్డి

విశాలాంధ్ర - బద్వేలు : భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన అక్షర శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన 68వ వర్ధంతి తెలుగుదేశం పార్టీ యువ నేత రితేష్ రెడ్డిఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు కార్యకర్తలు కలిసి ఘనంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రీతీష్ రెడ్డి మాట్లాడుతూ. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు అని భారతదేశం లో స్వేచ్ఛ స్వీయ గౌరవం సౌభ్రాతృత్వం కోసం ఎనలేని కృషి సల్పీ మానవ సమూహంలో మానవత్వాన్ని రగిలించేందుకు అహర్నిశలు కృషిచేసిన మహా మనీషి అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ ను ప్రపంచ మేధావిగా గుర్తించిన ఐక్యరాజ్యసమితి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాది పరిశ్రమల ఛైర్మెన్కస్తూరి కోటేశ్వర చైదరి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను ఐక్యరాజ్యసమితి ప్రపంచ మేధావిగా గుర్తించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాది గ్రామీణ పరిశ్రమల ఛైర్మెన్ కస్తూరి కోటేశ్వరచౌదరి పేర్కొన్నారు.అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక రాజకీయ దార్శనికుడు అని కొనియాడారు.భోదించు, సమీకరించు పోరాడు అనే నినాదాలతో అందరిని సంఘటితం చేశాయన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్,యామల సిద్దేశ్వర, పులెల రమేష్ బాబు,బండారు కార్తిక్,మౌలా పఠాన్,కొమరాల రాజశేఖర్, అంకిపల్లె భువనేశ్వర్,వలిమి కుమార్, మారెళ్ళ రామకృష్ణ, తెనేపల్లి చిన్న,గుర్రంపాటి మణి,హెమంత్ కుమార్ తదితరులు నివాళులు అర్పించారు.

సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన అడిషనల్ పిడి నాగరత్నమ్మ

విశాలాంధ్ర- సిద్ధవటం : సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం శుక్రవారం బీసీ, బాలుర వసతి గృహం లో 2023,24 సంవత్సరం ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ కార్యక్రమం శుక్రవారంనిర్వహించారు సిబ్బంది తీరు పట్ల పిడి నాగరత్న రత్నమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్ ప్రవర్తన పై, మండిపడ్డారు. ఎక్కడ పని చేస్తావు అంటూ, విధి నిర్వహణలో అధికారులతో ఎలా మాట్లాడాలో తెలుసుకోవాలని నా ఎదుట కనబడుద్దంటూ మందలించారు మర్యాద సంప్రదాయం కలిగి ఉండే విధంగా ఉండాలని లేదంటే చర్యలు తప్పవని ఆమె అన్నారు కూలీల రోజువారి మస్టర్ సంతకాలు తీసుకోవాలని పనులు కల్పించేటప్పుడు కూలీల ఫోటోలు తప్పనిసరిగా తీసుకోవాలని పనులు చేసేటప్పుడు కూలీల జాగర్తలపై ఫీల్డ్ అసిస్టెంట్ తెలపాలని అన్నారు ఏపీవో నరసింహులు మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో కూలీలకు పనిచేసిన దినములకు రూ.4,75, 32,000 చెల్లింపులు జరిగాయని అందులో మస్టర్ లో తేడాలు,పనిచేసిన ప్రదేశాల్లో కొలతలు తేడా ఉండడంతో 11,0,73/రూ రికవరీ చేశామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ విజిలెన్స్ అధికారి రామలింగారెడ్డి, ఏపీడి సోమేశ్వర్ రెడ్డి, ఏపీవో నరసింహులు, శివ శంకర్ రెడ్డి శైలజ, పంచాయతీ సెక్రటరీలు,ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-బద్వేలు : ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా స్థానిక జె వి భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుబ్రహ్మణ్యం. వీరశేఖర్.ఏరియా సహాయ కార్యదర్శి మస్తాన్. సిపిఐ పట్టణ కార్యదర్శి పి.బాలు. పొంగూర్ నాగరాజు గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య. పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని తహశీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దప్పేపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అతి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. డి.ఆర్.డి.ఏ. పి.డి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉన్న భూ వివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. డిసెంబర్ 6 నుండి 2025 జనవరి 8 వరకు 31 రోజులు రెవిన్యూ సదస్సుల నిర్వహణ ఉంటుందని ఈ కార్యక్రమంలో భూ సమస్యలన్నీ పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా యనమల మదన్ మోహన్ మాట్లాడుతూరెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ అక్రమణలు, ఫ్రీ హోల్డ్ , మ్యుటేషన్, 22ఎ, డీకేటి,రీ సర్వే, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలపై

వినతులు స్వీకరించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను పూర్తిగా రద్దు చేసి రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు. ఈ సదస్సులపై ప్రజలకు అవగాహన కల్పించి భూ సమస్యలు ఈ సదస్సుల ద్వారా పరిష్కరించు కోవచ్చునని వారికి అవగాహన కల్పించాలని యనమల మదనమోహన్ రెవెన్యూ సదస్సులో తెలిపారు. ఈ కార్యక్రమంలోనాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి, కిట్టు, గోవిందు వెంకటేష్,కాలవ ఆనంద్, రెడ్డయ్య యాదవ్, రామాంజి యాదవ్, పెద్ద ఓబులేసు, రెడ్డయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

బద్వేల్ తెదేపా ఇన్చార్జి రితీస్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- కలసపాడు : భూ సమస్యల పరిస్కరించడమే రెవెన్యూ సదస్సులు ముఖ్య ఉద్దేశం అని బద్వేలు తేదెపా ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి తెలిపారు.శుక్రవారం మండలంలోని రాజుపాలెం పంచాయతీలోని మల్లువారిపల్లె గ్రామంలో రెవెన్యూ సదస్సులో నిర్వహించారు. ఈ సందర్భంగా రితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజుపాలెం గ్రామంలో ఏ ఏ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పంచాయతీ సెక్రెటరీని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామ పంచాయతీలో ఖాళీ స్థలాన్ని సేకరించి ప్రజలు కొరకు అవసరమైతే ఉపయోగించాలని ఆయన కోరారు. గత ప్రభుత్వంలో భూములుకబ్జాలు చేసిన ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. మల్లువారు పల్లె గ్రామంలో కొండ వాగు 90 ఎకరాల భూమి ఉందని దీన్ని ఈ సర్వే చేపించి ప్రజల అవసరాలకు వాడుకోవాలని తెదేపా మండల నాయకుడు పాముri బాలిరెడ్డికోరగా దానికి సంబంధించిన రికార్డులను చూడాలని ఎమ్మార్వో ను రితీష్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ మధురవాణి మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా తన ద్రుష్టి కి తీసుకొని వేస్తే వెంటనే పరిష్కారం ఛేస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాధనకారి రంతు మాజీ జెడ్పిటిసి దాదాన భూపాల్ రెడ్డి కలసపాడు తెదేపా నాయకులు కొత్తపల్లి రంగారెడ్డి మల్లికార్జున్ రెడ్డి శంకవరం పట్టాభి రెడ్డి బత్తుల భద్రయ్య రామాపురం రసూల్ శ్రావణ్ కుమార్ రెడ్డి తెల్లపాడు రోసి రెడ్డి పుల్లారెడ్డి పల్లె కృష్ణారెడ్డి డిప్యూటీ తాసిల్దారుమోహన్ రాజు ఆర్ఐ సింధుజ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఎటువంటి సంఘటనలు జరగకుండా కలసపాడుఎస్సై ఘన మద్దిలేటి ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

రైతు సమస్యల పరిష్కారం కోసమే, రెవెన్యూ సదస్సులు

మండల స్పెషల్ ఆఫీసర్ జయసింహ వెల్లడి

విశాలాంధ్ర-సిద్దవటం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాహంగా రెవిన్యూ సదస్సులు నిర్వహించి రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందని మండలంలోని వంతాటి పల్లె గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం స్పెషల్ ఆఫీసర్ జయసింహ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తామని భూ సమస్యలు స్థల వివాదాలు, తావు లేకుండా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందని రైతుల నుంచి అర్జీలు తీసుకొని భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మండల ఇన్చార్జి తాసిల్దార్ మాధవి లత,, రెవిన్యూ ఇన్స్పెక్టర్, నరసింహ ప్రసాద్, సర్వేయర్ సుదర్శన్, వీఆర్వో ప్రభా కర్ రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి లక్ష్మి రెడ్డి, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి అంబేద్కర్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాత బస్టాండ్ నందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అతికారి క్రిష్ణ



విశాలాంధ్ర-సిద్దవటం : భారత రాజ్యాంగ సృష్టికర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా కడప కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం రాజంపేట జనసేన పార్టీ నాయకులు అతికారి క్రిష్ణ గారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా అతికారి క్రిష్ణ మాట్లాడుతూ సమానత్వం, సమరస్యం మరియు సామజిక న్యాయం కోసం సాటిలేని కృషి చేసిన భారత రాజ్యాంగ రూపాశిల్పి, భారతరత్న బి ఆర్ అంబెడ్కర్ గారని కొనియాడారు. ఈసందర్బంగా మహొన్నతమైన వ్యక్తిని స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అతికారి క్రిష్ణ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారం కోసమే, రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర- సిద్ధవటం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాహంగా రెవిన్యూ సదస్సులు నిర్వహించి రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందని మండలంలోని వంతాటి పల్లె గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం స్పెషల్ ఆఫీసర్ జయసింహ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తామని భూ సమస్యలు స్థల వివాదాలు, తావు లేకుండా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందని రైతుల నుంచి అర్జీలు తీసుకొని భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి తాసిల్దార్ మాధవి లత, రెవిన్యూ ఇన్స్పెక్టర్, నరసింహ ప్రసాద్, సర్వేయర్ సుదర్శన్, వీఆర్వో ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి లక్ష్మి రెడ్డి, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

ప్రపంచంలో అత్యంత విద్యావంతుడు బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భారతం వర్మ ప్రపంచంలో అత్యంత విద్యావంతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమిర్ బాబు శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదిగా రాజ్యాంగం పండితుగా పార్లమెంట్ ప్రజాస్వామ్యానికి విలువలు పెంచిన గొప్ప ఆదర్శప్రాయుడు అంబేద్కర్ అని పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అంబేద్కర్‌కు భారత రత్న గుర్తుకు మూల కారకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు రాష్ట్ర నాయకులు చీకటి చార్లెస్ నాసిర్ నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య రాయల్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాల కోసం పోరాడుదాం :రవిశంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :భారత దేశానికి దిశా నిర్దేశం చూపించినవారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన రాసిన భారత రాజ్యాంగం ద్వారానే దేశంలోని ప్రజలందరికీ అంతో ఇంతో సమాన హక్కులు, సమాన విలువలు పొందగలుగుతున్నారన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ 68 వ, వర్ధంతి పురస్కరించుకొని, కడప కలెక్టరేట్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్‌సిపి నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, లక్ష్మీదేవి,దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వెంకటేష్, విజయ్, తులసి రామ్, పేతురు పాల్గొన్నారు.

పెన్నా నదిలో నీటిలో యువకుడు మునిగి గల్లంతు

విశాలాంధ్ర-చెన్నూరు : మండల పరిధిలో గల వద్ద పెన్నా నదిలో సాయంత్రం నీటిలో యువకుడు సిఐ పురుషోత్తమ రాజు తెలిపారు.ఆయన తెలిపిన వివరాల మేరకు కడప, చిన్న చౌక్ ఏరియాలోని అశోక్ నగర్ కు చెందిన యోహాన్(20) తండ్రి ప్రతాప్, శుక్రవారం మధ్యాహ్నం03.30 గంటలకు ఫ్రెండ్స్ తో కలిసి విహార యాత్ర కోసము మండల పరిధిలోని వాటర్ గండికి వచ్చాడు. ఆడుకోవడానికి నీటిలోనికి దిగి ఆడుకుంటూ ఉండగా దాదాపు 4:30 గంటల సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. మృతుని పూర్తి పేరు దాట్ల యోహాన్ (20) అని తెలిపారు. నీటి ప్రవాహంలో కొట్టుకొని పోయాడని ఇంకా బాడీ దొరకలేదని బాడీ కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయులు ఇజాస్ మృతి బాధాకరం :మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాయచోటి ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు ఇజాస్ ఆకస్మిక మృతి బాధాకరం అని, ఉపాధ్యాయ లోకాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తోందని.. రాష్ట్ర రవాణా, క్రీడాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కడప నగరంలోని మృతుడు నివాసంలో ఇజాస్ కుటుంబ సభ్యులను రాష్ట్ర రవాణా, క్రీడాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించి.. అంజలి ఘటించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థుల ఆకతాయి చేష్టలు.. విద్య బుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడి ప్రాణాలు కోల్పోవడానికి కారణం అవ్వడం బాధాకరం అన్నారు. ఇటువంటి సంఘటనలు విద్యార్థి లోకానికే చెడ్డ పేరు తీసుకువస్తుందన్నారు.ఈ సంఘటనంపై ముఖ్యమంత్రి సీరియస్ గా ఉన్నారన్నారు. ఇజాస్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉందని.. ఇజాస్ మృతికి గల కారణాలను సమగ్రంగా విచారణ చేపట్టి తెలుసుకుంటామన్నారు. ఉర్దూ పాఠశాల అందరితో ఆప్యాయంగా, మంచిగా మాట్లాడే.. ఒక మంచి ఉపాధ్యాయుని కోల్పోయిందని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ఓదార్పును, తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుకుంటున్నామని తెలిపారు. అంతకు ముందు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఫోన్ చేసి మృతుని కుటుంబసబ్యులను పరామర్శించి, అధైర్య పడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు అభిమానులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాత బడుగు వర్గాల ప్రజల ఆరాధ్య దైవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ప్రకారము ఎస్సీ ఎస్టీ బీసీలకు నూటికి నూరు శాతం రిజర్వేషన్లు అమలుపరిచిన నాడే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనారిటీస్ ఉద్యోగుల సంక్షేమ సంఘము ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దాసరి సుధాకర్ ఆవేదనను వ్యక్తం చేశారు. కడప జిల్లా బ్రాంచ్ సేవాస్తంభ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సభ కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వి. ప్రకాశం ,మురళి, బ్యాంకు గంగయ్య, బాల ఓబయ్య, టి నారాయణ యాదవ్, బి కిరణ్ కుమార్, కే ఓబులేసు, రిటైర్డ్ తాసిల్దార్ వెంకటసుబ్బయ్య, చెన్నయ్య మొదలగువారు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

భారతావని భాగ్యవిధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

విశాలాంధ్ర -అట్లూరు: దేశంలో ఆకలి అంటరానితనం అసమానతలు రూపుమాపడం కోసం అహర్నిశలు శ్రమించి అక్షర జ్ఞానం ద్వారా భారతదేశ రూపురేఖలు మార్చాలని ఆలోచన చేసిన ఆశయ సాధకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అట్లూరు మండలం వేములూరు గ్రామంలో ఆయన చిత్రపటానికి గ్రామ నాయకులు మరియుదళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నాగదాసరి ఇమ్మానియేల్ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి తిరుపతి శ్రీనివాసులు వర్మ సీనియర్ దళిత నాయకులు తుమ్మలూరు మునెయ్య జాతీయ బీసీ సంఘం నాయకులు బుర్రి రాజగోపాల్ అట్లూరు మండలం ఉపాధ్యక్షులు రాజవోలు సుబ్బారెడ్డిసామాజిక చైతన్య సమితి నాయకులు చంద్ర , బ్రహ్మయ్య , యువ నాయకులు తిరుపాలు ఘనంగా నివాళులర్పించారు..

కలసపాడు ఎస్ఐగా ఘన మద్దిలేటి

విశాలాంధ్ర- కలసపాడు : కలసపాడు ఎస్ఐగా గణ మద్దిలేటి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై చిరంజీవి మైదుకూరు అర్బన్‌కు బదిలీపై వెళ్లడం తో మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా పనిచేస్తున్న మద్దిలేటి ఇక్కడి కి బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేశానని మండలం లో ప్రతి గ్రామం తనకు తెలుసునని ఈ ప్రాంతంలో ఎక్కడ ఏ సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కారం చేసేందుకు తనకు అనుభవం కూడా ఉంది అని ఆయన అన్నారు. తనపై మండల ప్రజల అభిమానం ఎక్కడికి పోలేదని పార్టీలకతీతంగా పనిచేస్తానని ఆయన అన్నారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక ద్రుష్టి పెడతాను అని ఆయన అన్నారు.

మెగా ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కలసపాడు : శనివారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లి తండ్రుల మరియు ఉపాధ్యాయులు మెగా ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని యంపిడిఓ -మహబూబి కోరారు తమ విద్యార్థులు స్థితి గతులు మరియు తమ పిల్లలకు చదువులు గురించి నేరుగా ఉపాధ్యాయులు నుంచి తల్లి తండ్రులు తెలుసు కునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.మండలములో 43 పాఠశాలలు ఉన్నాయి.ఈ పాఠశాలలో ఒకే రోజు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని యంపిడిఓ కోరారు.ఒక్కోక్క పాఠశాలకు ఒక అధికారి నీ స్పెషల్ అధికారి గా నియమించినట్లు ఆమె తెలిపారు.ముఖ్యంగా తల్లి తండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న చో వారి పిల్లలకు చదువులు గురించి నేరుగా తెలుసుకునేందుకు అవకాశం ఉందని ఆమె అన్నారు.

అట్టడుగుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-సిద్ధవటం : భారత దేశంలోని పేద అట్టడుగు వర్గాల హక్కుల కోసం బి.ఆర్ అంబేద్కర్ అని హెడ్మాస్టర్ శ్రీరాములు అన్నారు. సిద్ధవటం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ ఏ కులానికి ఏ మతానికి చెందిన వ్యక్తి కాదని రాజ్యాంగ హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి అని దళితుల జీవితాలను మెరుగు పరిచేందుకు కృషిచేసి వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శివార్జున,విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ రహదారికి బిజెపి ఆధ్వర్యంలో మరమ్మత్తులు

విశాలాంధ్ర -రాజంపేట: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారులు గుంతల మయం కావడంతో ప్రజల ఎదుర్కొంటున్న ఇబ్బందులు చూసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని బోయినపల్లి వద్ద జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలకు మరమ్మత్తులు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయినపల్లి అన్నమయ్య విగ్రహం దగ్గర ఉన్న గుంతలను అధికారులు పట్టించుకోకపోవడం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఎంతోమంది గుంతలో పడి కాళ్లు చేతులు విరిగిన అధికారులు స్పందించకపోవడంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆ గుంతలను మట్టితో నింపి జెసిబి యంత్ర సహాయంతో పూర్తిగా మరమ్మత్తులు చేశారు. ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వాహనాలు గొంతులో పడినప్పుడు రిపేరు అధిక ఖర్చులు అవుతున్నాయని చిన్న వాహనాల్లో వెళ్లేవారు గొంతులో పడి కాళ్లు చేతులు ఇరగ కొట్టుకుంటున్నారని వీటన్నిటి దృష్టిలో పెట్టుకొని వెంటనే పూర్తి చేయాలని బిజెపి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరి ప్రసాద్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి పాపయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్, రైల్వే కోడూరు అసెంబ్లీ కో కన్వీనర్ గాదెల శ్రీనివాసులు, పార్లమెంటు నాయకులు తోట నగేష్, వివి రమణ, సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి -ఎంపీపీ నిర్మల నారాయణ

విశాలాంధ్ర- కలసపాడు : మండలంలో పారిశుధ్యం పై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని మండల అధ్యక్షులు నిర్మల నారాయణ కోరారు. శక్రవారం స్థానిక మండల పరిషత్ సభా భవనం నందు మండల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఆమె సభా ధ్యక్ష్యురాలు గా నిర్వహించారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామాలలో వర్షం నీరు నిలువ ఉండడంతో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది అని దానిని వెంటనే నివారించి ప్రత్యేక దృష్టి పెటాలని ఆమె కోరారు. గ్రామాలలో పారిశుధ్యంతో జబ్బులు ఎక్కువ అవుతున్నాయని ప్రతి గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లి వ్యాధులు రాకుండా నివారించాలని కోరారు .అంతేకాకుండా గ్రామాల్లో త్రాగునీరు వీధిలైట్లు తదితర అత్యవసరమైన వాటిని త్వరితగతిగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్బ ఈవో పి ఆర్ డి మురళీమోహన్ సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ వైఎస్ఆర్సిపి మండల నాయకులు అంకన గురువు రెడ్డి రాజుపాలెం సర్పంచ్ సుధా రామకృష్ణారెడ్డి అన్ని పంచాయతీల ఎంపిటిసిలు సర్పంచులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు హామీ

విశాలాంధ్ర- వేంపల్లి: రాష్ట్రం లో గిరిజనుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు హామీనిచ్చినట్లు గిరిజన కో ఆపరేటివ్ కార్పోరేషన్ డైరెక్టరు మేదర రవికుమార్ తెలిపారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబునాయుడు, విద్యా శాఖ నారా లోకేష్‌ను కలుసుకుని గిరిజనుల సమస్యలను వారికి వివరించారు. రవికుమార్ మాట్లాడుతూ పదవి రావడానికి కృషిచేసిన కడప జిల్లా ముఖ్య నాయకులైన బీటెక్ రవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిలకు రుణపడి ఉంటానని తెలిపారు.

భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామసభలు

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలో నెలకొన్న భూ సమస్యల సత్వర పరిష్కారానికే రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల రెవెన్యూ గ్రామ సభల ప్రత్యేక అధికారి డిఎస్ఓ రఘురాం పేర్కొన్నారు. మండలంలోని వెలిగల్లు గ్రామ సచివాలయంలో తాసిల్దార్ భాగ్యలత ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామ సభను నిర్వహించా రు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న భూములకు సంబంధించిన రైతులు అందించే అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరిస్తు న్నామని తెలిపారు. తన పరిధిలో వీలుకాని సమస్యలను జిల్లా ఉన్నతాధి కారులకు నివేదిస్తామ ని తెలిపారు. రెవెన్యూ గ్రామసభలలో ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు జరగకుండా ఏఎస్ఐ వేణుగోపాల్ రెడ్డి పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్ రెడ్డి, పంచాయితీ, దేవాదాయ, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో కిరణ్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం మధ్యాహ్నం చెన్నూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సీఐ పురుషోత్తమ రాజుతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిం చారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు రుచికర మైన భోజనాన్ని అందించాలని, భోజనం, కూరల చక్కగా ఉండా లని, చుట్టూ పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు.మీకు ఏవైనా రేషన్ సక్రమంగా అందకుండా ఉన్న, ఇంకా ఏవైనా ఇతర కారణాలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని, అలాగే స్కూలుకు సంబంధించి రికార్డులు పరిశీలించడం జరిగిందని తెలిపారు.

అంబేద్కర్‌కు ఘననివాళి

విశాలాంధ్ర -సుండుపల్లి: మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి అర్పించారు,ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దప్పేపల్లె చంద్రమౌళి,జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్, షేక్ సలీమ్, బీసీ నేత చెన్నకృష్ణ, ఎం ఆర్ పి యస్ నేత మహాదేవ,తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-సంబేపల్లి : అన్నమయ్య జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల కార్యక్రమా నికి శ్రీకారం చుట్టడం జరిగిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సంబేపల్లి మండలం మోటకట్ల గ్రామంలో జరిగే రెవెన్యూ సదస్సుల కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో నూటికి 90 శాతానికి పైగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రధానంగా భూ అక్రమణలు, ఫ్రీ హోల్డ్ , మ్యుటేషన్, 22ఎ, డీకేటి,రీ సర్వే, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలపై వినతులు స్వీకరించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిల్ యాక్టర్ ను పూర్తిగా రద్దు చేసి రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు. అధికా రులు రెవెన్యూ సదస్సులలో భాగస్వాములై ప్రత్యేక శ్రద్ధతో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని మంత్రి ఆదేశిం చారు. తీసుకున్న ప్రతి ఫిర్యాదుకు సంబంధిత అర్జీదారునికి రసీదు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించి సమస్యలు పరిష్కరించాలన్నారు. మీ భూమి- మీ హక్కు డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు 33 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిసెంబర్ 6 నుండి 2025 జనవరి 8 వరకు రెవిన్యూ సదస్సుల నిర్వాహణ ఉంటుందని ఈ కార్యక్రమంలో భూ సమస్యలన్నీ పరిష్కరించుకోవచ్చు అన్నారు.

వరి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యాలయంలో రైతు సంఘం కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్లు పాత్రికేయుల సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో పెంగల్ తుఫాను తీరం దాటిన మూడు నాలుగు రోజుల తర్వాత కురిసిన అకాల వర్షాలకు వరి పైరు పడిపోవడం జరిగిందని, వరి పైరు పడిపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని, జిల్లాలోని వ్యవసాయ అధికారులు పడిపోయిన వరి పైరును, అదేవిధంగా వర్షానికి దెబ్బతిన్న మినుము పంటలను జరిగిందని వారికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి తరపున ధన్యవాదములు తెలియజేస్తు న్నామని, పడిపోయిన వరి పైరు వివరములను, వర్షానికి దెబ్బతిన్న మినుము పంట వివరములను సకాలంలో ప్రభుత్వమునకు అందజేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అయ్యేవిధంగా చర్యలు చేపట్టవలనని, 75 కేజీల వరి ధాన్యం ను 2000 రూపాయలకు తక్కువ కాకుండా ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వలన వ్యాపారులు బస్తాను 1200- 1300 రూపాయలకే కొనుగోలు చేస్తున్నారని , కావున రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతున్నాయని, దేశానికి అన్నం పెట్టే రైతులు బాధప దడం ఈ ప్రభుత్వాలకు ఏమా త్రం శ్రేయస్కారం కాదని, 2000 రూపాయలు తక్కువ కాకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, రైతులు పండించిన ధాన్యాన్ని కొద్ది రోజులు పాటు ఉంచుకోవ డానికి, సరియైన ధర వచ్చేవరకు ఉంచుకోవడానికి గిడ్డంగులు లేకపోవడం వల్ల రైతులు పండించిన ధాన్యాన్ని పొలాలలోనే, కల్లాలలోనే అప్పటికి ఉన్న ధరకు అమ్ముకొని అప్పుల పాలు అవుతున్నారని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మండల కేంద్రాలలో పాటు, గ్రామాలలో కూడా గిడ్డంగులను ఏర్పాటు చేయాలని, గిడ్డంగులను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని, వర్షానికి పడిపోయిన వరీ పంట పండించిన రైతులను ఆదుకోవాలని, వరి ధాన్యం ను 75 కేజీలు 2000 రూపాయలు తక్కువ కాకుండా కొనుగోలు చేయాలని, వర్షానికి దెబ్బతిన్న మినుము రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలను, ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ఫార్మసీ కళాశాల విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్ర స్థాయి కబడి పోటీలలో అన్నమాచార్య ఫార్మసీ కళాశాల విద్యార్థులు జి. వంశీ, ఎస్ యువరాజ్, సంజీవ, జి.వెంకట పవన్, ఎస్.కె హుస్సైన్, అక్బర్ వల్లి, ఎం మహేష్ బాబు, డి గణేష్, టివినోద్ కుమార్, సాయి మేఘనాథ్ రెడ్డి లు ఇటీవల నరసరావుపేట ఫార్మసీ కళా శాల వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ కబడ్డీ ఆటలో అత్యున్నత ప్రతిభ కనబరిచి, మొదటి బహుమతి సాధించారని కళాశాల వైస్ చైర్మన్ సి. ఎల్లారెడ్డి శుక్రవారం ఒక ఐటెంలో తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. స్వర్ణలత మాట్లాడుతూ కబడ్డీలో నే కాకుండా ఇతర ఆటల పోటీలైన పరుగు పందెంలో డి. గణేష్ మొదటి బహుమతి సాధించడం జరిగిం దని, అలాగే లాంగ్ జంప్ లో కూ డా డి.గణేష్ మూడో బహు మతి సాధించడం కళాశాలకు ఎంతో గర్వమని తెలిపారు. కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జ్ మిస్టర్ ఎం మధు, ఎస్ అశోక్ ఇతర విద్యార్థి మరియు అధ్యాపక బృందం విజయాన్ని సాధం చిన వారందరినీ అభినం దిం చా రన్నారు. అలాగే కళాశాల యాజమాన్యం కార్యదర్శి డాక్టర్ సి గంగిరెడ్డి, చైర్మన్ రామచంద్ర రెడ్డి లు కూడా విజయం సాధించిన విద్యార్థులనుఅభినందించడం జరిగిందని తెలిపారు.

ఇందుకూరులో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కర్షకుల భూ సమస్యల పరిష్కారమే అజెండాగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రెవెన్యూ సదస్సు శుక్రవారం వీరపునాయునిపల్లె మండల పరిధిలోని ఇందుకూరు గ్రామంలో జరిగింది. మండల ప్రత్యేక అధికారి గంజి మల్లికార్జునప్రసాద్, మండల తాహసీల్దార్ లక్ష్మీదేవి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ భూ సమస్యలను అధికా రుల దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

పేదలకు అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని మున్నూరు కు చెందిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్ తండ్రి కీర్తిశేషులు ఇడిమడకల సుబ్రమణ్యం 38వ వర్ధంతిని పురస్క రించుకుని శుక్రవారం ఆయన జ్ఞాప కార్థం మారుతీ ప్రసన్న లాడ్జి ఎదురుగా ఉన్నటువంటి పారా వద్ద మిషన్ వద్ద 500 మంది నిరుపేదలకు అల్పాహారా న్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం నిరుపేదలకు తన వంతు సహాయ సహ కారాలను అందించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు డిఆర్ఎల్ మణి, తరిగోపుల సంజీవ రావు, వెంకటేశు, వజ్రం నరసింహు లు, అరిటాకుల శ్రీనివాసులు, వాసు, మల్లికార్జున, పీవీ నరసింహారావు, మేస్త్రి రమణ, ఆవుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన బోరును ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర-సంబేపల్లి : సంబేపల్లి మండలం, మోటకట్ల గ్రామంలో నీటి సమస్య పరిష్కరించేందుకు శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి నూతన బోర్లు వేయడం జరుగుతుం దన్నారు. ఇప్పటికే పలు గ్రామాలలో బోర్లు వేసి మోటార్ బిగించి గ్రామా లకు నీటి సరఫరా చేయడం జరుగు తుందని రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి నీటి సరఫరా చేసేందుకు తమ వంతు చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు వురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.